క్లుప్తంగా

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ



రంగనాయకులును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు : క్రిష్టిపాడు గ్రామంలో వారం రోజుల క్రితం స్థలం వివాదం ఘర్షణలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త రంగనాయకులు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం రంగనాయకులును పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా ఉంటామని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

భూ సర్వే పనులు వేగవంతం చేయండి



గార్లదిన్నె సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ మధుసూదన్

గార్లదిన్నె: మండలంలో భూ సర్వే పనులు వేగవంతం చేయాలని ఆర్డీఓ మధుసూదన్ పేర్కొన్నారు. బుధవారం మర్తాడులో భూ సర్వే పనులను ఆర్డీఓ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సర్వేతో రికార్డులు నవీకరిస్తున్నామన్నారు. భూ సర్వేతో భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అంతకు ముందు గార్లదిన్నె గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. జంబులదిన్నె, మర్తాడులో జరుగుతున్న రీ సర్వే డేటా నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉషారాణి పాల్గొన్నారు.

టెన్త్ టాపర్‌కు నగదు బహుమతి



విద్యార్థికి నగదు అందిస్తున్న మాజీ ఎంపీపీ ప్రదీప్‌రెడ్డి

గార్లదిన్నె: కల్లూరు జెడ్పీ హైస్కూల్లో బుధవారం పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి రాకేష్‌కు మాజీ ఎంపీపీ ప్రదీప్ రెడ్డి బుధవారం రూ.20 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి రాధమ్మ జ్ఞాపకార్థం ఏటా టెన్త్ టాపర్‌కు నగదు బహుమతి అందిస్తానన్నారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం కులశేఖర్‌రెడ్డి, విజయరెడ్డి , చీమల కేశవయ్య తదిత రులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

గుత్తి రూరల్: వన్నేదొడ్డి గ్రామ శివారులో 44వ నంబర్ జాతీయ రహదారిపై బుధవారం టి.కొత్తపల్లికి చెందిన సుంకన్న కర్ణాటక మద్యం తరలిస్తుండగా సెబ్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి 19 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ అలీ అహ్మద్ పేర్కొన్నారు.

తప్పిన ప్రమాదం

గార్లదిన్నె: రాందాస్‌పేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం లారీని కారు ఢీకొన్న ఘటనలో ప్రమాదం తప్పింది. వివరాలు.. అనంతపురం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు రాందాస్ పేట వద్ద ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ షడన్ బ్రేక్ వేయడంతో ఢీకొంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జు యింది. కారులో ఉన్న వారు క్షేమంగా బయటపడ్డారు.

పొలాలకు దారి చూపండి



డీఈఓఎస్‌తో మాట్లాడుతున్న రైతులు

గుంతకల్లు: నూతన రైలు మార్గం నిర్మించడంతో తమ పొలాలు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని, దారి చూపాలని కసాపురం రైతులు బుధవారం సీనియర్ డీఈఎన్ అక్కిరెడ్డి వద్ద మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దికెర గుంతకలు మధ్య డబుల్ లైన్ ఏర్పాటు చేయడంతో కసాపురం నుంచి ట్రాక్ అవతలున్న పొలాలు వెళ్లేందుకు మోరీ ఏర్పాటు చేశారన్నారు. అయితే చిన్నపాటి వర్షానికి మోరీ మొత్తం వర్షపు నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామన్నారు. గతేడాది ట్రాక్ దాటలేక చాలామంది రైతులు తమ పొలాలను బీడుగా పెట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మోరిలో నీరు నిలవకుండా చూడటంతో పాటు, మోరీకి సమాంతరంగా సీసీ రోడ్డు వేస్తే ట్రాక్ అవతలికి రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటుందని తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సీనియర్ డీఈఎస్ హామీ ఇచ్చారు. సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి, ఉపసర్పంచ్ తలారి ఆంజనేయులు, రైతులు చంద్రారెడ్డి, రంగారెడ్డి, రాము, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమ యాత్ర జయప్రదం చేయండి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: ఆగస్టు 19 నుంచి మండలంలోని గుడిపాడు నుంచి నిర్వహించనున్న ప్రజాసంక్షేమ యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మండలంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దవడుగూరు, పెద్దపప్పూరు, తాడిపత్రి రూరల్ మండలంలో ప్రజాసంక్షేమయాత్ర విజయవంతమైందన్నారు. యాడికి మండలంలో యాత్ర దిగ్విజయమయ్యే పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున గ్రామాల్లో వర్గవిభేదాలు వీడి అందరూ ఐకమత్యంతో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. గ్రామాల్లో ఇంకా ఎవరైనా అర్హులై సంక్షేమ పథకాలు లబ్ధి పొందకుండా ఉంటే అటువంటి వారి వివరాలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పథకాలు అందేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు కూడా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. గుడిపాడు పంచాయతీ నుంచి రోడ్ మ్యాప్ త్వరితగతిన ఇవ్వాలని మండల నాయకులకు తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీ నేతకు పరామర్శ

అనారోగ్యంగా హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స చేయించుకుని రాయలచెరువులోని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని పచ్చారుమేకలపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత చిన్న వెంకటనాయుడును ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, నాయకులు, నాగేష్, చలమారెడ్డి, దండు రాముడు, కొట్టి వెంకటరామిరెడ్డి, నిట్టూరు రామాంజనేయరెడ్డి, భాస్కర్ రెడ్డి, శివకేశవ రెడ్డి, వెంకటరామిరెడ్డి, జయరామిరెడ్డి, రామాంజనేయులు, సుబ్బారెడ్డి, సులేమాన్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగానికి జగనన్న పెద్దపీట



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: వైద్యరంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాడు–నేడు నిధుల కింద రూ.2.63 కోట్లతో నిర్మించిన ఆదనపు భవనాలను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో డాక్టర్. వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేశారన్నారు. దీంతో పేదలకు గ్రామస్థాయిలోనే వైద్య సేవలందుతున్నాయన్నారు. దీంతో పాటు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా క్లినిక్‌లకు రాలేని వారి వద్దకు వైద్యులు వెళ్లి సేవలందిస్తున్నారన్నారు. ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు ఏర్పాటు చేశారన్నారు. పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారన్నారు. వీటికి నాడు–నేడు కింద నిధులు మంజూరు చేసి, వాటిని అభివృద్ధి పరుస్తున్నారని గుర్తు చేశారు. శింగనమల సీహెచ్‌సీలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందించాలనే నెపంతో నాడు–నేడు కింద రూ.2.63 కోటతో ఆదనపు భవనాలు నిర్మించామని తెలిపారు. భవనాలు కార్పొరేట్ ఆసుపత్రిల కంటే చాలా బాగున్నాయన్నారు. శింగనమల సీహెచ్‌సీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీఎంహెచ్ఓ యుగంధర్, డీసీహెచ్ఎస్ క్రిష్ణవేణి, ఎంపీపీ యోగేశ్వరి, డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, సర్పంచ్ నాగమునెమ్మ, వైస్ ఎంపీపీ విజయ, సీహెచ్‌సీ సూపర్‌డెంట్ డాక్టర్. రమణనాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్ రెడ్డి, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్లు శివశంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్‌పీ నారాయణ, మండల కన్వీనర్ నగేష్, చెన్నకేశవులు, రామాంజనేయులు, ఆదినారాయణ, రంగస్వామి, శకుంతలమ్మ, లలిత కళ్యాణి పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్ మొక్కలు నాటిన ఆలూరు

శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆలూరు సాంబశివారెడ్డి పదవతరగతి వరకు చదువుకోవడంతో నాడు–నేడు కింద దాదాపు రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయించి అదనపు గదులు, భవనాల మరమ్మతు చేయించారు. బుధవారం పాఠశాలలో మొక్కలు నాటారు. హెచ్ఎం సుజాతమ్మ పాల్గొన్నారు.

నెట్టికంటి ఆలయాభివృద్ధికి సహకరించండి



దేవదాయశాఖ కమిషనర్‌కు స్వామి తీర్థప్రసాదాలను అందిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి అన్నివిధాలా సహకరించాలని దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణను ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కోరారు. ఆలయ పాలకమండలి సభ్యుడు లోక్‌నాథ్‌శర్మతో కలిసి బుధవారం విజయవాడలోని దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయాభివృద్ధి విషయమై చర్చించారు. ఆలయంలోని నాలుగు గోపుర కలశాలకు బంగారు తాపడం పనులు చేపడుతున్న నేపథ్యంలో దేవదాయ శాఖ నుంచి సహకారం అందించాలని కోరారు. శని, మంగళ వారాలతో పాటు శ్రావణమాసం, ఉగాది ఉత్సవాల సమయంలో ఆలయానికి భక్తుల రద్దీ భారీగా ఉంటున్న సమయాల్లో సామాన్యులకు ఆలయ పడమర గోపురం నుంచి కాకుండా ప్రధాన రాజగోపురం నుంచి దర్శనం కల్పించేలా క్యూలైన్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలన్నారు. ఏడాదికి రూ.12 కోట్లు నికర ఆదాయం ఉన్న కసాపురం దేవస్థానాన్ని ఆర్జేసీ పరిధిలోకి అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధి విషయంలో కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

గేట్స్‌లో కార్గిల్ యుద్ధవీరులకు సన్మానం



కార్గిల్ దివస్‌లో పాల్గొన్న యుద్ధవీరులు

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం కార్గిల్ యుద్ధ వీరులను ఘనంగా సత్కరించారు. కార్గిల్ దివస్ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనంతపురం, గుత్తికి చెందిన పలువురు విశ్రాంత జవాన్లు హాజరయ్యారు. ఇందులో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వారిని కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధ వీరులు, తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ప్రతి ఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండాలన్నారు. అనంతరం కార్గిల్ యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో గేట్స్ ఎండీ రఘునాథ్‌రెడ్డి, డైరెక్టర్ వీకే వాణి, ప్రిన్సిపాల్ సురయ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు జూనియర్ కళాశాలల బంద్

తాడిపత్రి అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరూతూ శుక్రవారం జూనియర్ కళాశాలల బంద్ చేపడుతున్నట్లు ఏబీవీపీ నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా అనంతపురం విభాగ్ కన్వీనర్ అఖిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ కంబధ హస్తాల్లో ఉన్న ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను కాపాడాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజు, నగర కార్యదర్శి హరినారాయణ పాల్గొన్నారు.

విత్తనశుద్ధి తప్పనిసరి

పెద్దవడుగూరు : మండలంలోని రైతులు విత్తనం వేసే సమయంలో విత్తన శుద్ధి తప్పకుండా చేసుకోవాలని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కిశోర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దిమ్మగుడి, కండ్లగూడూరు గ్రామా రైతులతో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెలీ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు నూతన వ్యవసాయ పద్ధతులను గురించి వివరించారు. పొలాల్లో వర్షం నీరు అధికంగా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సూక్ష్మ పోషకాలు తక్కువ కావడంతో పత్తిలో ఆకులు ఎర్రబారి రాలిపోతాయని, నివారణకు 10 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్‌ను లీటర్ నీటి తో కలిపి పిచికారీచేయాలని సూచించారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి గిరిబాబు పాల్గొన్నారు.

కార్మికుల ధర్నా

తాడిపత్రి: సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పంచాయతీ పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన పత్రాన్ని ఎంపీడీఓ రంగారావుకు అందించారు. నాయకులు అంజి, వన్నూరప్ప, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, స్వచ్ఛభారత్ మండలాధ్యక్షుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మోహర్రం ప్రశాంతంగా జరుపుకోవాలి



పీర్ల ముజావర్ల తో మాట్లాడుతున్న ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి

యాడికి: మొహర్రం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో మొహర్రం నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం తాగి గొడవలు పెట్టుకోవడం, అల్లర్లు సృష్టించడం వంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండలంలోని పీర్ల ముజావర్లు పాల్గొన్నారు.

యల్లనూరు: మండలవ్యాప్తంగా మొహర్రం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. యల్లనూరు, నిట్టూరు, వెన్నపూసపల్లి , పాతపల్లి, జంగంపల్లిలో ఎస్ఐ పర్యటించారు. అనంతరం ఆయా గ్రామాల ముస్లింలతో చర్చించారు. ఏవైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బొప్పేపల్లి, దంతలపల్లి గ్రామాల్లోని కొందరిని బైండోవరు చేశామని తెలిపారు.

గుంతకల్లుటౌన్: మొహర్రం ప్రశాంతంగా జరుపుకోవాలని వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య తెలిపారు. బుధవారం సాయంత్రం వన్‌టౌన్ పీఎస్‌లో పట్టణంలో పీర్లచావిళ్ల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. పీర్ల ఊరేగింపు రోజున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి



ర్యాలీ నిర్వహిస్తున్న పౌర స్పందన వేదిక నాయకులు

గుంతకల్లుటౌన్: మణిపూర్‌లో మారణహోమాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని డిగ్రీ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌కె.నాయుడు, పౌరుల స్పందన వేదిక పట్టణ అధ్యక్షుడు జగ్గిలి రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో అమానవీయ ఘటనను నిరసిస్తూ పౌరుల స్పందన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బీరప్ప గుడి సర్కిల్ నుంచి గాంధీచౌక్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు నివాళులర్పించారు. వేదిక కార్యదర్శి సునీల్, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్, ఐద్వా కార్యదర్శి బి.జ్యోతి, సంచారజాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ నాయకులు మహేంద్ర, భీమలింగ, వెంకటేష్, సీఐటీయూ కసాపురం రమేష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఓపీడీఆర్, న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో..

మణిపూర్ ఘటనలో దుర్మార్గపు చర్యలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం న్యూడెమోక్రసీ, ఓపీడీఆర్, ఐఎఫ్‌టీయూ, పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నాయకులు యేసురత్నం, చిన్నా, హనుమంతు, రామాంజి, ఆశాబీ, భీమలింగ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: మణిపూర్ ఘటన నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద బుధవారం సీపీఐ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి రంగయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మహిళలపై ఆకృత్యాలు అధికమయ్యాయన్నారు. మణిపూర్ ఘటనపై పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రశ్నిస్తుంటే ప్రధాని మోదీ మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, మండల కార్యదర్శి నాగరంగయ్య, నాయకులు రత్నమయ్య, నరసింహారెడ్డి, నాయక్, సంజన్న తదితరులు పాల్గొన్నారు.

పామిడిలో జడివాన

పామిడి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో మూడురోజులుగా మండలంలో జడివాన కురుస్తోంది. ఈవర్షానికి లోతట్టుప్రాంతాలు చిత్తడిమయమయ్యాయి. దీంతో పాదచారులు, వాహనచోదకుల రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు.

తాడిపత్రి: నియోజకవర్గంలోని పలు మండలాలలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు వర్షం దంచికొట్టింది. తాడిపత్రి మండలంలో 8. 2 మి.మీ, యాడికి 15. 4 మి.మీ, పెద్దపప్పూరు 2.6 మి.మీ, పెద్దవడుగూరు మండలంలో 1. 2 మిల్లీమీటర్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి

యాడికి: చందన గ్రామంలో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఆచారిపై సోమవారం దాడికి పాల్పడిన చందన గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని టీఏలు ఎంపీడీఓ లక్ష్మీనారాయణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందన గ్రామ సమీపంలో ఉన్న యాడికి కాలువలో పెరిగిన కంపచెట్లను ఉపాధి కూలీలతో తొలగించారని, ఆనాడు ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మోహన్ సమక్షంలోనే కొలతలు వేశామన్నారు. అయితే అదనంగా కూలి వేయాలని ఏపీఓ కార్యాలయంలో ఏపీఓ రమేష్, టీఏల సమక్షంలోనే టీఏ ఆచారిపై రామ్మోహన్ దాడి చేశాడన్నారు.

అర్హులను ఓటరుగా నమోదు చేయండి

గుత్తి రూరల్: మునిసిపాలిటీతో పాటు మండల వ్యాప్తంగా 18 ఏళ్లు నిండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని ఆర్డీఓ రవీంద్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో ఆర్డీఓ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వార్డులకు సంబంధించిన ఓటర్లు ఆయా బూత్ పరిధిలోకి వచ్చేలా జాబితా తయారు చేయాలన్నారు. బీఎల్ఓలు తప్పుల్లేని ఓటరు జాబితా తయారు చేసేందుకు ఈవీఎస్‌పీ యాప్ ద్వారా మార్పులు, చేర్పులు చేయాలన్నారు. బీఎల్ఓలు నేరుగా ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా ప్రకారం ఓటరు పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. తహసీల్దార్ మహబూబ్‌బాషా, కమిషనర్ శ్రీనివాసులు, డీటీ లలిత, ఆర్ఐ సందీప్, వీఆర్ఓలు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్‌గా ఎర్రనాగప్ప



ఎర్రనాగప్ప

పుట్లూరు: స్వచ్ఛభారత్ మిషన్–2 మండల రీసోర్స్ కోఆర్డినేటర్‌గా ఎర్రనాగప్ప నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం ఎంపీడీఓ యోగానందరెడ్డికి నియామక పత్రాలను అందించి బాధ్యతలు స్వీకరించారు.

యాడికి: స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్‌గా మండల కేంద్రానికి చెందిన పోసా మల్లికార్జున నియమితులైనట్లు ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తెలిపారు. మల్లికార్జున బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో జాయినింగ్ రిపోర్టును అందజేశారన్నారు.

1న టెంకాయల వేలం

పెద్దపప్పూరు: అశ్వత్థనారాయణ స్వామి క్షేత్రంలో ఆగస్టు 1న టెంకాయల విక్రయం హక్కు, హోటల్ నిర్వహణ కోసం బహిరంగవేలం నిర్వహించనున్నట్లు ఈఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.50 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

దంచర్లలో ధర్మ ప్రచారం

గుంతకల్లు రూరల్: త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక గుంతకల్లు కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దంచర్ల గ్రామంలో ధర్మ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు గ్రామంలో శ్రీకృష్ణ భగవానుడి గొప్పతనాన్ని తెలియజేశారు. గుంతకల్లు కమిటీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

తాడిపత్రి: త్రైత సిద్ధాంత కర్త ఆచార్య ప్రబోధానంద బోధనలపై ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక తాడిపత్రి కమిటీ ఆధ్వర్యంలో తలారి చెరువు, ఊరుచింతల గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16, 17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారమని, త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలోని కులమతాలను రూపుమాపుటకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. కమిటీ అధ్యక్షుడు బాలయ్య, సభ్యులు రామానంద, శ్రీనివాసులు, వీరయ్య, చంద్రుడు, గంగాధర్, హేమంతు, ఉదయ్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘానికి విరాళం

తాడిపత్రి అర్బన్: స్థానిక పెన్షనర్ల అసోసియేషన్ భవన్‌లో అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి లక్ష్మీనారాయణరెడ్డికి బుధవారం విశ్రాంత ఉపాధ్యాయుడు సి.చంద్రశేఖర్‌రెడ్డి రూ.10 వేలు విరాళం అందించారు. సభ్యులు ఆదినారాయణస్వామి, అశ్వర్థరెడ్డి, సేతు, వెంకట్రామయ్య, రంగయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పామిడిలో చిన్న సరిగెత్తు

పామిడి: పట్టణంలోని పీర్ల మకాన్‌లో బుధవారం చిన్న సరిగెత్తు కార్యక్రమం నిర్వహించారు. పీర్లస్వాములను శోభాయానంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

1న మండల మీట్

తాడిపత్రి: మండల పరిషత్ కార్యాలయంలో వచ్చే నెల 1న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రంగారావు బుధవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

అర్హులకు సంక్షేమం..జగనన్న సురక్ష లక్ష్యం



సర్టిఫికెట్ అందిస్తున్న కమిషనర్ జి.రవి

గుంతకల్లుటౌన్: అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మైమూన్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తిలక్‌నగర్, ఇందిరానగర్, మండీబజార్ సచివాలయాల పరిధిలో ఆయా వార్డు కౌన్సిలర్లు ఆలూరు అర్షియాబేగం, మహాలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్ సంపత్ ఆచారి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఆయా వార్డుల్లోని అర్జీదారులకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ లావణ్య, మెప్మా టీపీఆర్ఓ మోహన్, సీఎంఎం .భవాని, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎస్.రామలింగప్ప, సచివాలయాల పట్టణ కన్వీనర్లు జింకల రామాంజినేయులు, ఖలీల్, మాజీ కౌన్సిలర్ రంగన్న, నాయకులు యూనస్, మల్లికార్జునశాస్త్రీ, అశ్వర్థనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పామిడి: పీ కొండాపురం సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల స్పెషలాఫీసర్ అప్పాజీ, ఈఓఆర్డీ బీవీ శశికళ, ఈఓ పీ చంద్రశేఖర్, పార్టీ పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్, ఒకటవ వార్డు ఇన్‌చార్జ్ మునగల రంగనాయకులు లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నేత ఎం రంగనాయకులు, సచివాలయ కన్వీనర్లు సుదర్శన్‌రెడ్డి, భాగ్య, రవీంద్ర, రెండోవార్డు ఇన్‌చార్జ్ సత్య, ధనుంజయ్ పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని చేనేత కాలనీ, హరిజనవాడ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జి.రవి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 14వార్డు ఇన్‌చార్జ్ హరినాథ్‌రెడ్డి, పరమేష్, కన్వీనర్ మల్లిఖార్జున, దూల రఘు, బాల కుళ్ళాయప్ప, విజయ్‌కుమార్, నవీన్‌కుమార్, ఆంజనేయులు, వాలంటీర్లు, గృహ సారథులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

యల్లనూరు: బుక్కాపురం గ్రామ సచివాలయం వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. నేటితో జగనన్న సురక్ష కార్యక్రమం ముగిసింది. ఎంపీపీ గంగాదేవి 212 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసరు ఫిరోజ్‌ఖాన్, సర్పంచు లక్ష్మీదేవి, తహసీల్దారు సుమతి, ఎంపీడీఓ వీరరాజు, ఇంజనీరు నరేంద్ర, ఏపీఓ షబ్బీర్‌బాషా పాల్గొన్నారు.

గుత్తి: మున్సిపాలిటీలోని 11వ వార్డు సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 663 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్ పర్సన్లు బిందె వరలక్ష్మి, పద్మలత, కౌన్సిలర్ సులోచన, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు రాజ్‌కుమార్ రెడ్డి, గురు ప్రసాద్‌యాదవ్, వార్డు ఇన్‌చార్జ్‌లు షరీఫ్, శ్రీకరం దనుంజయ, సురేష్, గుత్తి టౌన్ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, సచివాలయ నోడల్ ఆఫీసర్ కమ్ మున్సిపల్ మేనేజర్ మురళీధర్ పాల్గొన్నారు.

ఆగ్రోస్ ఎరువుల దుకాణం తనిఖీ

యాడికి: రాయలచెరువు ఆగ్రోస్ ఎరువుల దుకాణాన్ని బుధవారం ఏఓ మహబూబ్‌బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఎమ్మార్పీకే ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని, షాపుల ముంగిట నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు తీసుకున్న రైతులకు రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఏఓ వెంట సిబ్బంది రమేష్ ఉన్నారు.

రోడ్డు ప్రమాద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

గుత్తి రూరల్: రజాపురం గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా బుధవారం సీఐ వెంకట్రామిరెడ్డి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వాహనదారులు నిదానంగా వెళ్లాలన్నారు.

ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహకాలు

బుక్కరాయసముద్రం: ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పిస్తోందని ఎంపీడీఓ విజయభాస్కర్ తెలిపారు. బుధవారం పసులూరులో డ్రైలాండ్ హార్టికల్చర్ కింద పండ్లమొక్కలు నాటిన పొలాలను పరిశీలించారు. ఐదెకరాల పొలం ఉన్న రైతులందరూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈఓఆర్డీ దామోదరమ్మ, ఏపీఓ పోలేరయ్య పాల్గొన్నారు.